## 73- అంతిమ ఆచరణ ప్రకారం ఫలితం

عن عبد الله بن مسعود ﷺ قال: حدّثنا رسول الله ﷺ وهو الصادق المصدوق: **((إن أحدكم يُجمع في بطن أمّه أربعين يوما ثم يكون علقة مثل ذلك، ثم يكون مضغة مثل ذلك، ثم يبعث الله إليه ملكا بأربع كلمات، فيُكتب: عمله، وأجله، ورزقه، وشقيّ أم سعيد، ثم يُنفَخ فيه الروح، فإن الرجل ليعمل بعمل أهل النار حتى ما يكون بينه وبينها إلا ذراع فيسبق عليه الكتاب فيعمل بعمل أهل الجنة فيدخل الجنة، وإن الرجل ليعمل بعمل أهل الجنة حتى ما يبقى بينه وبينها إلاّ ذراع فيسبق عليه الكتاب فيعمل بعمل أهل النار فيدخلَ النار))**

అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త ﷺ సత్యమూర్తి, ఇది తిరుగులేని సత్యం. ఆయన ఇలా ప్రవచించారుః "**మీలో ప్రతి వ్యక్తి మాతృగర్భంలో ఈ విధంగా రూపొందుతాడు. మొదట 40 రోజుల దాకా (వీర్య బిందువు రూపంలో ఉంటాడు. తర్వాత అన్నే రోజులు ద్రవరక్త రూపంలో ఉంటాడు. ఆ తర్వాత అన్నే రోజులు మాంసపు ముద్ద (పిండం) రూపంలో ఉంటాడు. ఆ తర్వాత అల్లాహ్ ఒక దూతను నాలుగు ఆజ్ఞలు ఇచ్చి పంపుతాడు. –అతని కర్మలు, మృత్యువు, ఉపాధిని ఇంకా అతను దౌర్భాగ్యుడవుతాడా లేక సౌభాగ్యుడవుతాడా అనే విషయాన్ని వ్రాయమని ఆదేశిస్తాడు. ఆ తర్వాత అతనిలో ప్రాణం పోయబడుతుంది.**

**పోతే మీలో ఒక వ్యక్తి నరకవాసుల ఆచరణ చేస్తూ ఉంటాడు. (ఆ దుష్కర్మల కారణంగా) అతనికి, నరకానికి మధ్య ఒక గజం మాత్రమే ఎడం ఉంటుంది. అంతలో అతని విధివ్రాత గెలిచి అతను స్వర్గవాసులు చేసే పనులు చేస్తాడు. (తత్ఫలితంగా అతను) స్వర్గంలో చేరుకుంటాడు. అదే విధంగా మరొకడు స్వర్గవాసులు చేసే ఆచరణ చేస్తూ ఉంటాడు. అతనికి, స్వర్గానికి మధ్య ఒక గజం మాత్రమే ఎడం ఉండిపోతుంది.**

**అంతలో అతని విధివ్రాత గెలిచి అతను నరకవాసులు చేసే పనులు చేస్తాడు. (తత్పర్యవసానంగా అతను) నరకం పాలవుతాడు.** (బుఖారి, ముస్లిం).

عن جابر رضي الله عنه قال: سمعت رسول الله ﷺ يقول: **(( يُبْعث كلّ عبد على ما مات عليه))**

**"ప్రతి వ్యక్తి (ఏ విశ్వాసం, ఆచరణపై) మరణిస్తాడో ఆ ప్రకారంగా లేపబడుతాడు"** అని ప్రవక్త తెలిపారని, జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (ముస్లిం).